WWW.EPAPER.MAHAADAILY.COM

ANN తెలుగు

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-05-2024 | శనివారం

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



- ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ పాండురంగాపురంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు
- శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

వివరాలు 7లో

# యూటీ పనులు త్వరగా పూర్తి చేయండి

అధికారులను ఆదేశించిన మంత్రి పొంగులేటి

- పాలేరు సాగర్ కాలువ పనుల ఆకస్మిక తనిఖీచేసిన మంత్రి
- యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ అండర్ టన్నెల్ (యూటీ) పనులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే
- స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి

వివరాలు 2లో



జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే..


# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

: ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు

వివరాలు 3లో



# వైరస్ వచ్చేస్తుంది..!




## కోవిడ్ మళ్లీ ముంచెత్తుతున్నదా?

## ఖమ్మంలో అప్రమత్తమైన యంత్రాంగం

పిల్లలు, వృద్ధులే లక్ష్యం..జాగ్రత్తలే కవచం.. ప్రైవేట్ ఆసుపత్రులకు ముందస్తు హెచ్చరిక

ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ మహమ్మారి మళ్లీ తలెత్తుతోంది. గతంలో నరాల్ని మండించిన తొలి, రెండో వేవ్‌లు తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఏ విధంగా ప్రజల జీవనాన్ని బలితీసుకున్నాయో అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు మళ్లీ అదే దృశ్యం తలెత్తబోతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు కూకట్‌పల్లిలో వైద్యుడికి కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ కావడం, మరోవైపు ఢిల్లీలో 23 కేసులు నమోదవడం కలకలం రేపుతుండగా... చైనాలో వెలుగులోకి వచ్చిన మరో ప్రమాదకర వైరస్ హెచ్‌ఎంపీవీ దేశంలోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే బెంగళూరులో కేసు నమోదు కావడంతో తెలంగాణకు బార్డు చెబుతున్న సూచనలు మరింత తీవ్రత కలిగిస్తున్నాయి. దీనిపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమవుతున్నా, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలే ముందుగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టమవుతోంది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వివరాలు 8లో



### ప్రజలే జాగ్రత్తగా ఉండాలి ..

"హెచ్‌ఎంపీవీ వైరస్ తెలంగాణలో ఇంకా నమోదు కాలేదు. అయినప్పటికీ, ప్రజలంతా ముందే జాగ్రత్తలు పాటిస్తేనే వైరస్‌ను ఎదుర్కొనగలుగుతారు. ముఖ్యంగా తల్లిదండ్రులు చిన్నారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జ్వరం, జలుబు ఉంటే ఆసుపత్రికి వెంటనే తీసుకెళ్లాలి. స్వీయ రక్షణ చర్యలతో పాటు మాస్క్‌లు, శానిటైజర్‌లు, పోషకాహారంతో రోగనిరోధక శక్తిని పెంపొందించాలి.

– డా. కళావతిబాయి, జిల్లా వైద్యాధికారి

Follow: @ANNTELUGU
24-05-2024 | శనివారం
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# వైరాలో మెగా జాబ్ మేళా



**వైరా, మహా :** వైరా నియోజకవర్గంలో జరుగుతున్న మెగా జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు పమ్మి అశోక్ కోరారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారధ్యంలో, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో, సింగరేణి సంస్థల సహకారంతో ఖమ్మం జిల్లాలోని వైరాలో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ మేళాలో 90కు పైగా కార్పొరేట్ కంపెనీలు పాల్గొననున్నాయని, ఇది యువత భవిష్యత్తును మారుస్తుందని అశోక్ అన్నారు. యువతీ యువకులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, తోటకూర గోపి, మల్లు రామకృష్ణ, ధరవత్ శంకర్ నాయక్, కంభంపాటి సత్యనారాయణ, కుమ్మరికుంటల ఉపేందర్, చల్లగొండ్ల సురేష్ పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్‌లో అన్నదానం



**కొణిజర్ల , మహా .** కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంకు చెందిన కీ.శే. యాసా లక్ష్మి నర్మయ్య 5వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా ఓ మానవతా కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌లో ఉన్న 199 మంది అనాథలు, దివ్యాంగులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ద్వారా కుటుంబ సభ్యులు వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని యాసా లక్ష్మి నర్మయ్య కుమార్తె పైడిగుమ్మల సరస్వతి , అల్లుడు పైడిగుమ్మల శ్రీనివాస్ లు తమ కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. "ప్రతి సంవత్సరం ఈ కుటుంబం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. ఇది ఇతరులకు కూడా మంచి ఆదర్శం," అని వారు అన్నారు. ఈ సందర్భంగా యాసా లక్ష్మి నర్మయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ ప్రార్థనలు చేశారు. అన్నదానం అనంతరం ఫౌండేషన్ లోని వృద్ధులు, చిన్నారులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

# గుంటుపల్లిగోపవరంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిక

**ఎర్రుపాలెం, మహా :** మండలంలోని గుంటుపల్లిగోపవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కోట వెంకటేశ్వర్లు, కొండూరి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో మాజీ సర్పంచ్ కోట శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా చేరిక. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కవిత, మాజీ మండల పార్టీ అధ్యక్షులు,శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శీలం కవిత, భీమవరం మాజీ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాంబశివరావు, మీనవోలు మాజీ ఎంపీటీసీ కుడుములు మల్లికార్జునరెడ్డి, తదితర మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# యూటీ పనులు త్వరగా పూర్తి చేయండి

- అధికారులకు ఆదేశించిన మంత్రి పొంగులేటి
- పాలేరు సాగర్ కాలువ పనుల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి
- యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ అండర్ టన్నెల్ (యూటీ) పనులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే
- స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి





**కూసుమంచి, మే 23, మహా:** పాలేరు ఎడమ కాలువ యూటీ పనులను వేగవంతం చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూటీ) నిర్మాణ పనులను శుక్రవారం కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ (యూటీ) కొట్టుకపోయింది. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించాం. శాశ్వత పరిష్కార ప్రాతిపదికన రూ.14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించి, పనులను త్వరితగతిన చేసుకుంటూ వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్టులలో పనిచేసి గడువులోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిచేలా వేగవంతంగా పనులు చేస్తున్నాం. ఖమ్మం జిల్లాలో సుమారు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలేరు సాగర్ కాలువ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఖమ్మం జిల్లా రైతుంగానికి అండగా ప్రభుత్వం నిలుస్తుంది.

# ప్రధానోపాధ్యాయులు విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలి

## : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, మే 23 (మహా)** : ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని, వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పని చేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని, పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహా పత్రిక
Follow: @ANNTELUGU
24-05-2024 | శనివారం
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం


జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే..


# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

## : ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం, మే 23 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే శుక్రవారం దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుంటలో ఉండే 12 మంది యువకులకు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగింది. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో ,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# కర్ణాటకలో సైబర్ నేరస్థుడిని అరెస్టు



**ఖమ్మం, మే 23 (మహా) :** మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి, డిజిటల్ అరెస్టు చేసి సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలంలోని టీచర్స్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన నాగుల బ్రహ్మం గారికి ఫోన్ లో మనీ లాండరింగ్ పాల్పడారని, ముంబాయి పోలీసులమని, అరెస్టు చేస్తామని బెదిరించి, అక్టోబర్ 2024 లో ఫలు ధఫాలుగా సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో రూ. 32 లక్షలు అకౌంటికి వెళ్ళిన మహ్మద్ జాఫర్ బెల్గాం, వయస్సు 40 సం॥ రాల వ్యక్తిని కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు, నిందుతున్ని సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు అని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, కర్ణాటకలోని హుబ్లీలో నిందుతున్ని అరెస్టు చేసి, ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకువచ్చిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్.ఆర్.వి . ఫణిందర్ ని, ఎస్సై రంజిత్ కుమార్ ని, సహకరించిన ఎస్సై విజయకుమార్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. అభినందించారు.

# చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్




**ఖమ్మం, మహా.** పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద రావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా మండలం పాలడుగులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24x7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహానానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహానాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వ స్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహానాలు సీజ్ చేస్తారని అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా,మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మే 23, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నవదంపతులను ఆశీర్వాదించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ముద్రబోయిన శ్రీకాంత్ రజిత వివాహ కార్యక్రమం స్థానిక స్టార్ గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నూతన దంపతులకు పొంగులేటి వారి పట్టువస్త్రాలను అందజేశారు. ముందుగా స్టార్ గార్డెన్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, సూర్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, ముద్రబోయిన సత్యనారాయణ, వడ్తియా సెత్రామ్ నాయక్, సుధాకర్ రెడ్డి, బానోతు రవి నాయక్, ఐతగాని ప్రభాకర్, బెజవాడ శ్రీకాంత్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి మృతి, సంతాపం తెలిపిన నామ



**ఎర్రపాలెం, మహా :** మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాల రావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుశీలమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన, గోపాలరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని చరవాణి ద్వారా తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పేదలకు ఉపాధి దూరం చేస్తున్న కేంద్రం

- ఉపాధి కొత్త నిబంధనలతో ఆసక్తి చూపని కూలీలు
- ఉపాధి హామీ చట్టం రక్షణకై 30న కలెక్టరేట్ ముట్టడి, ధర్నా



**కారేపల్లి, మహా,** వామపక్షాల బలం, ఒత్తిడితో యూపీఏ 1 ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మాణిక్యారం లో ఉపాధి పనులను వ్యకాస బృందం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి కొండెబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ ఈజీఎస్ పథకానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి, పేదలకు ఉపాధిని దూరం చేయాలనుస్తుందన్నారు. ఉపాధి పథకంలో కొలతల విధానం, రెండు పూటల పని, పని ప్రదేశంలో ఫోటో దించటం వంటి కొత్త నిబంధనలతో పనులపట్ల పేదలకు ఆసక్తి సన్నగులుతుంది అన్నారు. గుట్టలపై పనిచేస్తున్న క్రమంలో రోజు కూలి రూ 7080 మాత్రమే పడుతుందని, అవి కూడా వారం వారం చెల్లించుటలేదన్నారు. పేదలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి కొలతలతో సంబంధం లేకుండా రూ.600ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మేట్లకు పారితోషికం, పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్టు, పారా గడ్డపలుగు, తట్టల, సౌకర్యం కల్పించకుండా కూలీల పట్ల వివక్షత కొనసాగుతుందని వారు. పని ప్రదేశానికి ఆటోచార్జీలు చెల్లించాలని చట్టం చెప్తున్నా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ పక్క ఇండ్లు అర్హులైన అందరికీ ఇవ్వాలన్నారు. పేదల డిమాండ్లపై ఈ నెల 30న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ధర్నాకు సంబంధించి గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి సైదులు, డేగటి గోపాల్, పోతర్ల నాగేశ్వరరావు, వడ్డూరి వీరబాబు, గోసుల పుల్లమ్మ, అనసూరి సరస్వతి, కుర్ర లక్ష్మి, రాజు, మౌనిక, రమ్య, సాయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి




**టేకులపల్లి మహా** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ అక్షయపాత్ర, కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను, డాక్టర్ కంచర్ల వెంకటేష్ 40 మంది క్షయ వ్యాధి కి మందులు వాడుతున్న రోగులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వైద్యాధికారి... మాట్లాడుతూ అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం మాంసాహారం,చికెన్ చేపలు, గుడ్లు పన్నీరు పాలు పాల పదార్థాలు చిక్కుడు జాతి ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ వారు పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వీరిలాగే సమాజంలోని పారిశ్రామికవేత్తలు ధనవంతులు స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# తహశీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసి న కాంగ్రెస్ నాయకులు

**దమ్మపేట ,మే23 మహా :** మండలానికి నూతనంగా వచ్చిన తహశీల్దార్ భగవాన్ రెడ్డి ని పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు , యువజన నాయకులు చామర్తి గోపిశాస్త్రి , మండల నాయకులు పగడాల రాంబాబు ఆధ్వర్యంలో గౌరవంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన మండలంలో అనేక విదాలుగా రైతులు పలు భూసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. అందుకు సమాదానంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈ మండలం తో సివిల్ సప్లై లో గతంలో అనుభవం ఉందని అన్నారు. సాధ్యమైన మేరకు రైతులకు మేలు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కందుల వెంకటేశ్వరరావు ,పసుమర్తి వీరరాఘువులు (పెద్దబాబు), పాస్టర్ దేవయ్య , పగడాల కృష్ణారావు ,గట్ల సర్వేశ్వరరావు ,కుప్పాల రాంబాబు ,ఉలవల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ అధికారుల నుంచి చాకచక్యంగా తప్పించుకున్న ఉన్నతస్థాయి అధికారి

- రెండుసార్లు చివరి నిమిషంలో తప్పించుకున్న అధికారి
- అధికారిని సహకరిస్తుంది ఎవరు
- ఇప్పటివరకు విఫలం అవని ఏసీబీ అధికారులు విఫలం

**టేకులపల్లి మహా ,** జిల్లా కేంద్రంలో ఏసీబీ వల్ల నుంచి హేమాహేమీలు తప్పించుకొని వైనం నేడు మండలంలోని ఒక ఉన్న స్థాయి ఉద్యోగి లంచాలకు మరిగి ప్రతి విషయం లోనూ బాధితుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తుండడంతో బాధితులు ఏసీబీ అధికారులకు సంప్రదించినట్లు తెలుస్తుంది ఏసీబీ అధికారులు సదరు అధికారిని రెండుసార్లు పట్టుకోడానికి ప్రయత్నించనా ఏసీబీ కార్యాలయ సిబ్బంది ఆ అధికారికి అనుకూలమైన మనుషులు ఉన్నారు వారు ఉప్పందించడం వాళ్లని ఆ అధికారి తప్పించుకున్నాడు అని మండల ప్రజలు చర్చించుకున్నారు ఇంతకీ అధికారి ఎవరు ఆ డిపార్ట్మెంట్లో ఉన్న స్థాయి ఉద్యోగి అయి ఉంటాడని కొంతమంది లేదా ఇటీవల కాలంలో రెవెన్యూ వ్యవస్థపై పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నాయి కావున రెవెన్యూ అధికారులై ఉంటారని మరి కొందరు లేదు పైపుల దొంగలు ముత్యం మాఫియా విచ్చలవిడిగా అభ్యర్థులు కథనాలు పత్రికల్లో వస్తున్నాయి కథనానికి వారై ఉంటారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు దాడులు సరే అక్రమార్కుల జాడేది... జిల్లా కేంద్రంలో హేమా హేమీ అధికారులు ఏసీబీ వల్ల నుంచి తప్పించుకోగా విలవిలాడి దొరికిన వైనం నేడు మండలాధికారి తప్పించుకోవడంలో ఆంతర్యం ఏమిటి అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# శుభకార్యాలకు హాజరైన మంత్రి పొంగులేటి



**ఎర్రుపాలెం, మహా :** తెలంగాణా రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎర్రుపాలెం మండలం లోని పలు శుభకార్యాలకు విచ్చేసిన సందర్భంగా మీనవోలు గ్రామం లో వద్ద మొదటి సారిగా మంత్రి హోదాలో మండలానికి విచ్చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలో జరిగే అయిలూరి బాల్ రెడ్డి, శివకుమారి దంపతుల కుమారుడు అజయ్ కుమార్ రెడ్డి, నవ్య వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. అనంతరం జమలాపురం రెడ్డి కళ్యాణ మండపం లో యర్రంరెడ్డి నాగేశ్వర రెడ్డి, శివకుమారి దంపతుల కుమారుడు శివ రాంమ్ రెడ్డి, నవ్యా రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. అదే గ్రామ వాసి ముల్లంగి గాబ్రియేల్ ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ జరగగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కాపర్తి శ్రీనివాసా చారి ఇటీవల బైపాస్ సర్జరీ జరగటం తో ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి. సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, కోట రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, కడియం శ్రీనివాసరావు, పంబి శివ, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, జి బాబురావు, వేమిరెడ్డి త్రివేణి,దేవరకొండ రాజీవ్ గాంధీ, రాజు, నన్నపనేని రామారావు, అంకశాల శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటనారాయణ, మొగిలి అప్పారావు, మురళి, పురుషోత్తమ రాజు,బుర్ర నారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు, జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాపై ఉపాధి హామీ పని ప్రదేశంలో ప్రచారం



**కారేపల్లి, మహా,** వైరాలో శనివారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేందర్ కోరారు. జాబ్ మేళా విజయవంతం కోసం శుక్రవారం కారేపల్లి సమీపంలో ఉపాధి పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ సహకారంతో నిర్వహిస్తున్న జాబ్ మేళా కు 80 ప్రవేట్ సంస్థలు 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయన్నారు. జాబ్ మేళాకు 7,10, పాస్, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు ఉంటాయన్నారు. జాబ్ మేలకు సంబంధించి క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు వెళ్ళు వారికి కారేపల్లి, చీమలపాడు, మాదారం, భాగ్యనగర్ గ్రామాల నుండి బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూ. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందించిన కాంగ్రెస్ నాయకులు



**దమ్మపేట ,మే23 మహా :** మండలంలోని మొద్దులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హత కలిగిన లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొద్దులగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు.గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వడం చేతకాని టిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని , జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో సహాయకారిగా ఉండాలన్నారు.అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇందిరమ్మ ఇండ్లను అందించడం పట్ల నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ , మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా భాస్కరరావు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల అధికారులు, సెక్రటరీ, ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి గౌసుద్దీన్ ఆర్థిక సాయం

**కారేపల్లి, మహా,** కారేపల్లి గ్రామానికి చెందిన గుర్రం వీరస్వామి కుటుంబానికి బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన వీరస్వామి మృతితో ఆ కుటుంబం ఇబ్బందులు తెలుసుకున్న గౌసిద్దీన్ బాధిత కుటుంబానికి సందర్శించి రూ 5000 నగదు 50 కేజీల బియ్యంను అందజేశారు కారేపల్లి లో ఎవరు ఏ ఆపదలో ఉన్న తన సమాచారం ఇస్తే వెంటనే సహాయం అందజేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పేదవారి కుటుంబాలకు తన వంతు ఆర్థిక సాయం చేయడానికి నేను ఎల్లప్పుడు ముందు ఉంటానని గౌసుద్దీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ ,డొంకెన రవీందర్ , రాచబంటి రామకృష్ణ, సురేష్, రాకేష్, గుర్రం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులైన చిన్నపిల్లలకు.. విద్య అత్యంత ముఖ్యం

- డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్, స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి. స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**భద్రాద్రి కొత్తగూడెం, మే 23 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం మరియు వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, దివ్యాంగులైన చిన్నపిల్లలకు విద్య ముఖ్యమని, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్, స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి. స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు శ్రద్ధ వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపే విధంగా తమ చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఆర్.బి.కే.ఎస్. వాహనం ద్వారా చెక్ అప్స్, హోం విజిట్స్, ఎడ్యుకేషన్, భవిత స్కూల్స్ ద్వారా అలవెన్సులు, స్కాలర్షిప్లు మంజూరు చేస్తారని, వాటిని కచ్చితంగా అమలు చేసేటట్లు చూస్తామని, అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, బ్యాక్లాగ్ వేకెన్సీస్ నింపుటకు చర్యలు తీసుకుంటామని, యూ.డి.ఐ.డి. కార్డులు మంజూరు చేయుటకు , సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పనులు కల్పిస్తామని, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు నందు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా అంత్యోదయ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్లను నియమిస్తామని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. జిల్లా వయోవృద్ధుల కొరకు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా మరియు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని మండలాలలో ఆయుర్వేదిక్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, వయోవృద్ధులకు సహాయ సహాయ ఉపకరణములు కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ లు మరియు సంక్షేమ చట్టం ద్వారా వయో వృద్ధులకు రక్షణ కల్పిస్తామని, మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రాజ్ జిల్లా ఎస్పీ, , వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్, డి.అనసూర్య ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్.జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్ఓ, సిహెచ్ రాజేష్ మెప్మా పీడి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీరామ్, జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఈ.ఇందిరా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, కే. సంజీవరావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డి మధు ఆర్డిఓ కొత్తగూడెం, డి. దామోదర్ రావు ఆర్డీవో భద్రాచలం, ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆర్ ఉపేందర్, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, సిడిపివోలు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన యువత అన్నిరంగాల్లో ముందుండాలి

### - జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్




**దమ్మపేట ,మే23 మహా :** మండలంలోని గిరిజన యువత మత్తుపదార్థాలకు భానిసలు కాకుండా ,అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు అన్ని మండలాల ఏజెన్సీ గిరిజన యువకులకు ఆయా పరిదిలోని స్టేషన్ ఎస్ఐ ల చేత ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ,అవగాహన సదస్సులు నిర్వహించారు. దీనిలో భాగంగానే దమ్మపేట యస్సై సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఏజెన్సీ గిరిజన గ్రామమైన పూసుకుంట లో కొండరెడ్ల గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా యువతకు డ్రైవింగ్ లైసెన్సు లు శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి తో పాటుగా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

- సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు
- త్వరలో పూర్తి కార్యాచరణతో ఎం ఓ యు
- అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం






**భద్రాద్రి కొత్తగూడెం, మే 23 (మహా):** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ శ్రీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు. సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరాం మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణిని ఛైర్మన్ మరియు అధికారులు ఘనంగా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్. విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూ జీ సీడీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్దే, పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (హెచ్ ఆర్ డి) రఘుపతి, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**ఖమ్మం సిటీ, మహా.** గుర్తింపు కార్డు వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని,గుర్తింపు ను నిలబెడుతుందని నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం నాయి బ్రాహ్మణ కాలనీలో గల సంఘ కార్యాలయంలో సంఘ సభ్యుల సమక్షంలో హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డును అందజేశారు.నగరంలో వివిధ హెయిర్ సెలూన్ లలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులను అందించటం వల్ల సంఘ సభ్యుడియొక్క వ్యక్తిత్వాన్ని , గౌరవాన్ని పెంపొంచింపజేస్తుందని అన్నారు.సమాజంలో తనకంటూ ఓ గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా సంఘ సభ్యులకు గుర్తింపు కార్డులను ఇవ్వడంతో భవిష్యత్ లో నాయీ బ్రాహ్మణులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సంఘ సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్నామని,మన ఉపాధి కోల్పోయేలా చేసి, నాయీబ్రాహ్మణుల జీవితాల్లో చీకట్లు నింపుతున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేసేంత వరకు వివిధ రాజకీయ,సామాజిక సంఘాల మద్దతు కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అనధికార కట్టడాల తొలగింపు



**ఖమ్మం, మహా.** ఖమ్మం నగర అభివృద్ధికి అడ్డుకట్టలు వేసే అనధికార కట్టడాలపై నగర పాలక సంస్థ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ పరిణామంలో భాగంగా, నగరంలోని బురాన్పురం రోడ్ నెంబర్ 7లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని ఈరోజు మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. నగర పాలక సంస్థ ప్రతినిధుల వెల్లడింపునుసారం, పట్టణ నిర్మాణ నియమావళిని తుళ్లుమని ఉల్లంఘిస్తూ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నవ్యక్తులపై ఇప్పటికే ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయబడినది. గుర్తించినవారిపై తక్షణ చర్యలతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా నిర్బంధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర శుభ్రత, ప్రజల భద్రత, సమన్వయపూర్వక అభివృద్ధి దృష్ట్యా అనధికార కట్టడాలపై మున్సిపల్ యంత్రాంగం కఠినమైన చర్యలకు ఉపక్రమించిందని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చెందిన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఒక విజ్ఞప్తిని కూడా చేసినారు - భవన నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరు, నగర పాలక సంస్థ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లేదంటే సంబంధిత కట్టడాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, పట్టణాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, ఎలాంటి నిబంధనల ఉల్లంఘనకూ ఊరట ఇవ్వదని, అటువంటి చర్యలను ఎంత కఠినంగానైనా అణచివేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేసింది.

# వర్షా కాలం ముందస్తు చర్యలపై మున్సిపల్ కమిషనర్ సమీక్ష



**ఖమ్మం, మహా.** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, గత ఏడాది వరదల అనుభవాన్ని పరిశీలిస్తూ ఈసారి ముందుగానే సమగ్ర ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గతంలో వరద ప్రభావితమైన్ని డివిజన్లలో నీళ్లు వచ్చిన ఇల్లు తదితర వివరాలపై సమీక్ష జరిపి, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఇన్‌చార్జ్ అధికారులను నియమించారు. ప్రతి డివిజన్‌కు వార్డు ఆఫీసర్, సానిటరీ సూపర్వైజర్‌తో కలిపి బృందాలు ఇంజనీరింగ్ అధికారులు కలిసి బృందాలుగా ఏర్పడి పనిచేయాలని అన్నారు అలాగే, వరద సమయంలో ప్రజలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించేందుకు అవసరమైన అన్ని వసతులతో కూడిన రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల్లో మంచినీటి సరఫరా, విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు, కూలర్లు, ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి డివిజన్‌లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, కార్పొరేటర్లు, యువతను వాలంటీర్లుగా చేర్చి ప్రజలకు తక్షణ సమాచారాన్ని చేరవేయనున్నట్లు చెప్పారు. ప్రజలు రిహాబిలిటేషన్ సెంటర్లకు చేరుకున్న వెంటనే నివాసం, ఆహారం, వైద్య సహాయం వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక సానిటరీ సూపర్వైజర్లను నియమించి, మొత్తం వ్యవస్థను ఇన్‌చార్జ్ ఆఫీసర్ మరియు వార్డు ఆఫీసర్ పర్యవేక్షిస్తారని తెలిపారు. అంతేకాక, అత్యవసర సమయాల్లో ప్రజల పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రతి కాల్‌కు స్పందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. గత సంవత్సరం అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని వరద ప్రవాహానికి గురయ్యే డివిజన్లో కాలువలు అన్ని శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని వర్షం వచ్చిన నీరు ఎమ్మటే వెళ్లిపోయేలా కాలువలు శుభ్రంగా ఉంచాలని అన్నారు.

# భూగర్భ విద్యుత్ వ్యవస్థలపై డిస్కమ్స్ అధ్యయన బృందం బెంగళూరు సందర్శన



**ఖమ్మం, మహా.** రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరంతో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లో ఉపరితల విద్యుత్ లైన్లను తొలగించి, భూగర్భ విద్యుత్ సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిస్కమ్ సంస్థల సీఎండీలు నిర్దేశించిన నేపథ్యంలో, సంబంధిత సాంకేతిక బృందం నేడు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరును సందర్శించింది. ఈ సందర్భంగా బెంగళూరు ఎలక్ట్రిక్ సప్లై కంపెనీ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆధునిక భూగర్భ విద్యుత్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించారు. ఇటీవల బెంగళూరులో దాదాపు రూ.5400 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భూగర్భ విద్యుత్ సరఫరా మోడల్‌ను తెలంగాణ బృందం అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా, 11 కెవి భూగర్భ కేబుల్స్, ఉపరితల ఎల్ టి ఓవర్‌హెడ్ లైన్ల పనితీరు, అమలు విధానాలు, కేబులింగ్ నాణ్యత, సాంకేతిక అవరోధాలు, తగిన జాగ్రత్తలపై ప్రత్యక్షంగా అవగాహన పొందారు. బృందం చేసిన పరిశీలనలో, ఓవర్‌హెడ్ లైన్లను భూగర్భ కేబుల్స్‌గా మార్చిన తర్వాత గాలి, వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయాలు గణనీయంగా తగ్గినట్టు గుర్తించారు. అంతేగాక, విద్యుత్ లైన్ నష్టాలు (లైన్ లాస్), ప్రమాదాలు కూడా తగ్గడంతోపాటు, రహదారుల వెంట చెట్లు తొలగించే అవసరం లేకుండా పచ్చదనం పరిరక్షణకు దోహదపడుతోందని వివరించారు. ఈ అధ్యయన బృందంలో హైదరాబాద్‌కు చెందిన సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ నుంచి చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ కామేశ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ సతీష్ పాల్గొన్నారు. అదే విధంగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వరంగల్ నుంచి చీఫ్ ఇంజినీర్ కె. వెంకటరమణ, ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజినీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి పాల్గొన్నారు. ఈ సందర్శన అనంతరం, బెంగళూరు మోడల్‌ను తెలంగాణకు అన్వయించేందుకు తీసుకోవలసిన చర్యలపై విశ్లేషణ చేసి, ప్రాజెక్టు రూపకల్పనకు అమలు లక్ష్యాలను నిర్ధేశించే దిశగా సన్నద్ధత మొదలైంది.

# నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్



**నేలకొండపల్లి, మే 23 మహా:** స్థానిక నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, 5s అమలు, హెచ్ ఆర్ ఎం ఎస్, సీసిటివి, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు..స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, పోలీస్ స్టేషన్ అవరణలో వున్న కేసులకు సంబంధించిన వాహనాలు పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు. పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ పాండురంగాపురంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ
- పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, మహా.** అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ లోని పాండురంగాపురంలో పర్యటించి కోటి రూపాయలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాండురంగాపురం ఖమ్మం నగరానికి దూరంగా ఉండేదని, నేడు కాలక్రమేణా అభివృద్ధి చెంది నగరంలో కలిసిపోయిందని అన్నారు. రెండు, మూడవ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలను అమలు చేయాలని అన్నారు. రోడ్డు వెడల్పు, డ్రైయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ప్రజలను ఒప్పించి చేయని పక్షంలో నగరవాసులు వరదల సమయంలో మరొకసారి ఇబ్బందులకు గురవుతారని మంత్రి తెలిపారు. 50 సంవత్సరాల కాలం ఖమ్మం నగరం అభివృద్ధిని అంచనా వేస్తూ అవసరమైన త్రాగునీరు, రోడ్లు, ఇతర మౌళిక వసతులు కల్పన చేయాలని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. పాండురంగాపురం ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు పెంచుకుంటే మనకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఆటంకాలను అధిగమించాలని అన్నారు. డ్రైయిన్ నిర్మాణ పనులకు వెంటనే పెగ్ మార్కింగ్ చేయాలని అన్నారు ప్రభుత్వ భూములు ఆక్రమణ గురి కాకుండా చూడాలని అన్నారు. నగరంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రౌండింగ్ కావాలని, ప్రభుత్వం విడుదల చేసే నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, త్రాగునీటి సరఫరా కోసం మరో 220 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు పక్కల జాతీయ రహదారులు వచ్చాయని, రైల్వే కనెక్టివిటీ ఉందని, మంచి వైద్య సదుపాయాలు, విద్యా సంస్థలు ఏర్పడ్డాయని, వైద్య కళాశాల, స్టేడియం నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు మతాలు, కులాల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకోవాలి అనుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలంతా సోదరుల్లా కలిసి ఉంటేనే ఆనందంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, కార్పొరేటర్ లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి




**నేలకొండపల్లి, మే 23 మహా:** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు లో నూతనంగా నిర్మించనున్న పార్టీ గద్దె నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో అర్హత కలిగిన వారికి మాత్రమే ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల లో అన్ని స్థానాలలో విజయం సాధించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీనివాసరావు, నాయకులు ఆజయ్, కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం, మధుసూధన్రావు, మస్తాన్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల లోనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిర్వహించాలి

**నేలకొండపల్లి, మే 23 మహా:** వేసవి సెలవుల లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ను నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిభిరం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం విద్యా రంగం ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 31 వరకు తలపెట్టిన బడిబాట కార్యక్రమం ను విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్ధుల సంఖ్యను పెంచేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ట్రెజరీ కార్యాలయాలలో బిల్లులు మూలుగుతున్నాయని అన్నారు. 2008 డీఎస్సీ కాంట్రాక్ ఉపాధ్యాయులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభ్వు పాఠశాలల నమోదు ను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు బుర్రి వెంకన్న, జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శి సురేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు జ్యోతి, టి.గురవయ్య, కార్యదర్శులు డి.అరుణ, నాసరయ్య, శ్రీనివాసరావు, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వైరస్ వచ్చేస్తుంది..!


- కోవిడ్ మళ్లీ ముంచెత్తుతున్నదా?
- ఖమ్మంలో అప్రమత్తమైన యంత్రాంగం
- పిల్లలు, వృద్ధులే లక్ష్యం..జాగ్రత్తలే కవచం
- ప్రైవేట్ ఆసుపత్రులకు ముందస్తు హెచ్చరిక



**ఖమ్మం మహా.** ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ మహమ్మారి మళ్లీ తలెత్తుతోంది. గతంలో నరాల్ని మండించిన తొలి, రెండో వేవ్‌లు తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఏ విధంగా ప్రజల జీవనాన్ని బలితీసుకున్నాయో అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు మళ్లీ అదే దృశ్యం తలెత్తబోతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు కూకట్‌పల్లిలో వైద్యుడికి కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ కావడం, మరోవైపు ఢిల్లీలో 23 కేసులు నమోదవడం కలకలం రేపుతుండగా... చైనాలో వెలుగులోకి వచ్చిన మరో ప్రమాదకర వైరస్ హెచ్‌ఎంపీవీ దేశంలోకి అడుగు పెడుతోంది. ఇప్పటికే బెంగళూరులో కేసు నమోదు కావడంతో తెలంగాణకు బార్డు చెబుతున్న సూచనలు మరింత తీవ్రత కలిగిస్తున్నాయి. దీనిపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమవుతున్నా, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలే ముందుగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టమవుతోంది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**★ కోవిడ్ మళ్లీ ముంచెత్తుతున్నదా?**

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఓ ప్రముఖ వైద్యుడికి కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ కావడం మొదటి హెచ్చరికగా మారింది. నాలుగు రోజులుగా జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ఆయనకు తలనొప్పి, రుచి, వాసన లేకపోవడంతో టెస్టులు చేయించగా, కరోనా పాజిటివ్ వచ్చింది. ఇది ఒకవేళ సమాజంలో మళ్లీ వైరస్ చుట్టుముట్టే సూచన అయితేనేం, ఈ సారి ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అదే సమయంలో ఢిల్లీలో



ఇప్పటికే 23 కేసులు నమోదవడంతో వైరస్ వ్యాప్తి మళ్లీ చాపకింద నీరులా జరుగుతోందనే విషయం స్పష్టమవుతోంది. గత వేవ్‌లను తలుచుకుంటే ఈసారి మరింత అప్రమత్తత అవసరం.

**★ హెచ్‌ఎంపీవీ ..కరోనా తరహా మరో వైరస్**

చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్‌ఎంపీవీ వైరస్‌పై భారత్‌లో ఇప్పటికే ఆందోళన మొదలైంది. ఇది కూడా శ్వాసకోశాలపై తీవ్ర ప్రభావం చూపించే రకం. ఈ వైరస్‌కు సంబంధించిన లక్షణాలు జ్వరం, జలుబు, దద్దుర్లు, న్యుమోనియా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి మానసిక, శారీరక అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా 15 ఏళ్లలోపు చిన్నారులు, వృద్ధులు ఎక్కువ ప్రమాదానికి లోనవుతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బెంగళూరులో ఇప్పటికే ఓ చిన్నారికి వైరస్ సోకిందన్న వార్త తెలంగాణలో ప్రజలను కలవరపెట్టింది.

**★ ఖమ్మంలో అప్రమత్తమైన యంత్రాంగం**

హెచ్‌ఎంపీవీకి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల మేరకు ఖమ్మం జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య వివరాలు సేకరించడానికి ఆశా వర్కర్లను రంగంలోకి దించారు. వైరస్ వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

**★ ప్రజలే జాగ్రత్తగా ఉండాలి .. వైద్యుల హెచ్చరిక.**

"హెచ్‌ఎంపీవీ వైరస్ తెలంగాణలో ఇంకా నమోదు కాలేదు. అయినప్పటికీ, ప్రజలంతా ముందే జాగ్రత్తలు పాటిస్తేనే వైరస్‌ను ఎదుర్కొనగలుగుతారు. ముఖ్యంగా తల్లిదండ్రులు చిన్నారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జ్వరం, జలుబు ఉంటే ఆసుపత్రికి వెంటనే తీసుకెళ్లాలి. స్వీయ రక్షణ చర్యలతో పాటు మాస్క్‌లు, శానిటైజర్‌లు, పోషకాహారంతో రోగనిరోధక శక్తిని పెంపొందించాలి."

**– డా. కళావతిబాయి, జిల్లా వైద్యాధికారి**



## విత్తనాల ఎంపికలో అప్రమతంగా ఉండాలి




**నేలకొండపల్లి, మే 23 మహా:** విత్తనాల ఎంపికలో రైతులు అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండల కేంద్రంలోని ఏవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు...వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు సమయంలో బిల్లులు తప్పని సరిగా తీసుకోవాలని, బిల్లు పై డీలర్ల సంతకం ఉండాలని అన్నారు. బిల్లు ను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్ లో పేరు పొందిన 'కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని అన్నారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దని, గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీ.టీ.విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటేనే సమాచారం ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడ చట్ట పరంగా భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎవరైనా డబ్బు అడ్వాన్స్ గా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయం భూములకు పెరిగిన కౌలు





**నేలకొండపల్లి, మే 23 మహా:** స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూములకు నిర్వహించిన కౌలు వేలం కు మంచి స్పందన వచ్చింది. గత ఏడాది కంటే ఆదాయం పెరిగింది. దేవాలయం ఈవో కె.శ్రీకాంత్ సమక్షంలో వేలం పాటను నిర్వహించారు. మొత్తం 11 విభాగాలకు చెందిన భూములకు వేలం పాటు నిర్వహించారు. వాటిలో 8 ప్రాంతాలకు చెందిన భూములకు వేలం పాటను ఖరారు చేసుకున్నారు. గత ఏడాది రూ.7,91,500 కు వేలం పాట ను ఖరారు చేసుకున్నారు. కానీ ఈ వేలం పాటలో రూ.8,79,100 లకు కైవసం చేసుకున్నారు. అంటే గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.87.600 అదనంగా వేలం లో పెరిగింది. మిగిలిన మూడు చోట్ల భూములకు ఈ నెల 28 న వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, సభ్యులు మోర మల్లయ్య, కైలాసపు త్రికోటేశ్వరీ, పి.సత్యం, సత్యనారాయణ, పూజారి తుపురాణి మధుసుధనాచార్యులు, నాచేపల్లి సోసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, కురాకుల నాగేశ్వరరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు... భవిష్యత్ ముద్దు

- ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం
- డ్రగ్స్, దూమపాణం మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
- పాలేరు సంతలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు




**కూసుమంచి, మే23, మహా:** మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందరికీ వినూత్న రూపంలో అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలకు సెలవు రోజున జన సమూహం ఉండే ప్రాంతాలకు వెళ్లి మత్తుతో కలిగే నష్టాలను వివరిస్తూ అందరిలో ఆలోచనను రేకెత్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం, గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచకొండ ప్రభాకర్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. డ్రక్స్ నిర్మూలన కు తన వంతు బాధ్యతగా శుక్రవారం కూసుమంచి మండలం లోని పాలేరు గ్రామంలో నిర్వహించె వారసంతలో ప్రజలకు మద్యపానం, ధుమాపాణం గంజాయి వంటి మత్తు పదార్థాలు తాగువద్దని ఆరోగ్యానికి హానికరం అంటూ వివరించారు. మద్యం డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూకరపత్రాలు పంచి పెడుతూ అవగాహన కల్పించారు. మత్తుకు బానిసై యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని, అలవాట్లు అదుపులో ఉంటేనే జీవితం అదుపులో ఉంటుందని పేర్కొన్నారు.నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచాడు.తన స్నేహితుడు మద్యానికి బానిసై అనారోగ్యంతో మరణించాడని దీంతో మనస్థాపానికి గురై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఇలాంటి దుస్థితి ఇంకెవరికి రావద్దని సదుద్దేశంతో విచిత్ర వేషధారణతో మైక్ చేత పట్టుకొని ఫ్లెక్సీ తో ప్రచారం నిర్వహిస్తున్నాడు.మత్తు బారినపడి,సమాజంలో యువత డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిసలుగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతూ తమ తల్లి తండ్రులను బాధపెడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలతో చేతిలో మైకుని పట్టుకొని విచిత్ర వేషధారణతో వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన చేస్తున్న ప్రచారం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యం



**సత్తుపల్లి, మహా.** అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి శుక్రవారం సత్తుపల్లి లోని రాణి ఫంక్షన్ హాల్ లో, వేంసూరు లోని ఉన్నత పాఠశాలలో ఆవరణలో.. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. సత్తుపల్లి పట్టణం లో 369 మందికి మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 581 మందికి, వేంసూరు మండలంలో 618 మందికి పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ..గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. పదేళ్ళ పదవీకాలంలో కాలయాపన చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపును పేదలు ఒక పండుగలా చేసుకోగలుగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శభాష్ ఖమ్మం రైల్వే పోలీస్

**ఖమ్మం సిటీ, మహా :** ఖమ్మం రైల్వే స్టేషన్‌లో బుధవారం మధ్యాహ్నం అప్రతిష్ఠిత ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఓ యువకుడు స్టేషన్ లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కి, హైటెన్షన్ విద్యుత్ వైర్ల మధ్య హఠాత్‌గా వింత చేష్టలు చేయడం ప్రారంభించాడు. పూటకోసారి అరుస్తూ, మెల్లిగా నడుస్తూ, కిందకి చూసి ఊగిపోతూ, సాయంత్రం రద్దీ సమయంలో ప్రయాణికుల్ని తీవ్ర భయాందోళనకు గురిచేశాడు.విషయం తెలుసుకున్న వెంటనే ఖమ్మం రైల్వే పోలీస్ సిబ్బంది స్పందించి, అప్రమత్తమయ్యారు. సైకో తరహాలో ప్రవర్తిస్తున్న ఆ యువకుడిని సర్దిచెప్పేందుకు వారు గంటల తరబడి ప్రయత్నించారు. స్థానికులు కూడా పోలీసులకు సహకరించారు. అయినా మద్యం మత్తులో ఉన్న ఆ యువకుడు ఒక మాట వినకుండా అల్లరి చేస్తుండడంతో పరిస్థితి ఉత్కంఠతరంగా మారింది. అత్యవసరంగా జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిని రంగంలోకి దింపిన పోలీసులు, ప్రత్యేకంగా తేవించిన రక్షణ వల ఉపయోగించి ఆ యువకుడిని పట్టుకున్నారు. చిన్న నాటి తేడాతో తీవ్రమైన ప్రమాదం జరగేదన్న బెంగ మధ్య రెండు గంటల సుదీర్ఘ ప్రయత్నాల తర్వాత అతడిని క్షేమంగా కిందకు దించగలిగారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**కామేపల్లి,మహా.** మహిళలుచైతన్యంతోఆర్థికఅభివృద్ధిసాధించాలనిఇల్లందునియోజకవర్గఎమ్మెల్యేకోరంకనకయ్యఅన్నారు.మండలపరిధిలోనిముచ్చర్లక్రాస్‌రోడ్‌వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో స్త్రీ టీ స్టాల్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ప్రత్యేక అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం ద్వారా సబ్సిడీపై రుణాలు అందజేసి వారిని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటి ఇల్లాలు అభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏపీఎం చైతన్య, సీసీలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుల ఘోస పట్టని ఎమ్మెల్యే

- కాంగ్రెస్ కు చేతకాదంటే ,బిజేపి తో పరిష్కరిస్తా..
- గిరిజన పామాయిల్ రైతుల తో బిజెపి జిల్లా అద్యక్షులు బైరెడ్డి



**దమ్మపేట ,మే23 మహా :** మండలంలో పామాయిల్ రైతులకు ,మరొక వర్గానికి మద్య వివాదం తారాస్థాయికి చేరుతున్నట్లు పత్రికల ద్వారా తెలుసుకున్న భద్రాద్రి జిల్లా బిజెపి అద్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాదిత గిరిజన రైతుల పామాయిల్ తోటలను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న గిరిజన ఎమ్మెల్యే ఆదినారాయణ గిరిజన పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పక పోవడం సిగ్గు చేటన్నారు. తోటి గిరిజనులకే సహాయం చేయలేని నిస్సాహాయ స్దితిలో ఈ ప్రాంత ఎమ్మెల్యే ఉన్నాడంటే , అది పూర్తిగా కాంగ్రెస్ పాలకుల వైఫల్యమే అన్నారు. ముందుగా మండలంలోని ఎమ్మెల్యే గ్రామమైన గండుగులపల్లి లో ఓ సన్నకారు గిరిజన రైతు పామాయిల్ తోటను సందర్శించారు. తోటలో గమనించిన ఆఫ్ టైప్ మొక్కల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి జగ్గారం గ్రామంలోని మరొక గిరిజన రైతు తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును వివరించారు. 2016నుండి 2022 మద్యకాలంలో ఆయిల్ ఫెడ్ అధికారులు కొందరు చేసిన ఘరానా మోసానికి గిరిజన రైతుల కు అన్యాయం జరిగిందని వివరించారు. గిరిజనేతర రైతుల తోటలలో కూడా దాదాపుగా 50 శాతం మొక్కలు ఆఫ్ టైప్ మొక్కలు గా ,నపుంసకత్వంతో ఉన్నాయని తెలిపారు. శాస్త్రవేత్తలు ఈ విషయంపై స్పందించి ,జన్యుపరమైన లోపం వల్లనే ఈ తరహా మొక్కలు వచ్చాయని తెలిపారని అన్నారు. ఈ విషయంలో ఆనాటి ప్రభుత్వం సంబంధిత అధికారిని సస్పెండ్ చేసినట్లే చేసి ,మరలా ఉన్నత స్థాయి ఉద్యోగ విదిలో చేర్చారని అన్నారు. అంతేకాదు ఫ్యాక్టరీ లలో కూడా రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని వివరించారు. అన్ని విషయాలు వివరిస్తూ కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి కి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , వ్యవసాయ కమీషన్ చైర్మెన్ కు ఫిర్యాదులు వినతి పత్రాలు అందించామని తెలిపారు. ఏ ఒక్క పాలకులు కూడా గిరిజన రైతుల గోడును పట్టించుకోకుండా ,తిరిగి తమ పైనే నిందారోపణలు చేస్తున్నారని వివరించారు.